## జాతకం


**మ**నలో చాలామంది ఆవును పూజిస్తారు కదా. దానివల్ల లాభమేమిటి?

**– రాజేశ్వర్ రెడ్డి, వరంగల్**

దానిని 'గోపూజ' అంటారు. ఈ పూజకి మన పురాణాల్లో ఎంతో విశిష్టత ఉంది. గోక్షీరం పూజిస్తే... నాగలోక ప్రాప్తి లభిస్తుంది. అంతేకాక భూమిపై నాగుపాముల భయం ఉండదు. ఆవు గిట్టల్లో గంధర్వులుంటారు. కనుకత గిట్టలను పూజిస్తే... గంధర్వలోక ప్రాప్తి. గిట్టల ప్రక్కన అప్సరసలుంటారు. ఆ భాగాన్ని పూజిస్తే... సఖ్యత, సౌందర్యం లభిస్తా యి. ఇవేకాకుండా జాతక రీత్యా శని దోషం ఉన్న వారు, గ్రహచారం బాగా లేనివారు,

# గోపూజ వల్ల ఫలితమేమిటి?

(ఆవుపాలు)లో చతుస్సముద్రాలుంటాయి. సర్వాంగాలలో సమస్త భువనాలు దాగి



ఉంటాయి. ఆవు నుదిటి భాగంలో శివుడు, కొమ్ముల చివరలో మూడుకోట్ల యాభైలక్షల తీర్థాలు వుంటాయి. వాటిపై చల్లిన నీటిని సేవిస్తే... త్రివేణి సంగమంలోని నీటిని శిరస్సు పై చల్లుకున్నంత ఫలితం లభిస్తుంది. నుదుట న శివుడు ఉంటాడు కనుక అక్కడ శివ అష్టోత్త రం, సహస్రనామాలు పఠిస్తూ... బిళ్వ దళాలతో పూజిస్తే... సాక్షాత్తు కాశీ విశ్వేశ్వరుడ్ని పూజించిన ఫలితం దక్కుతుంది. గోవు నాసిక యందు సుబ్రహ్మణ్యస్వామి వుండటం వల్ల నాసికను పూజిస్తే... సంతాన నష్టం ఉండదు. ఆవు చెవివద్ద అశ్వినీ దేవతలు కొలువై ఉంటారు. వారిని స్వర్గలోక వైద్యులు అంటారు. అందువల్ల ఆవు చెవిని పూజిస్తే... సమస్త రోగాల నుండి విముక్తి అవుతుందంటారు. ఆవు కన్నుల దగ్గర సూర్య, చంద్రులు ఉంటారు. వారిని పూజిస్తే... అజ్ఞానమనే చీకటి నశించి జ్ఞానకాంతి, సకల సంపదలు కలుగుతాయి. ఆవు నాలికపై వరుణ దేవుడు వుండటం వల్ల అక్కడ పూజిస్తే... శీఘ్ర సంతతి.

ఆవు సంకరంలో ఉన్న సరస్వతీదేవిని పూజిస్తే... విద్యాప్రాప్తి. ఆవు చెక్కిళ్ళలో కుడి వైపున యముడు, ఎడమవైపున ధర్మదేవత లుంటారు. కనుక వాటిని పూజిస్తే... యమబాధలుండవు, పుణ్యలోకప్రాప్తి. ఆవు పెదవుల్లో ప్రాతఃసం ధ్యాది దేవతలుం టారు. వాటిని పూజిస్తే... పాపాలు నశిస్తాయి. ఆవు కంఠంలో ఇంద్రుడిని పూజిస్తే... ఇంద్రియ పాటవాలు, సంతానం కలుగు తుంది. ఆవు పొదుగులో నాలుగు పురుషార్థాలు ఉంటాయి. కనుక ఆ చోట పూజిస్తే... ధర్మార్థ, కామమోక్షాలు కలుగు తాయి. ఆవు గిట్టల చివర 'నాగదేవతలు' ఉంటారు. వాటిని



పెళ్లికానివారు గోస్తోత్రం చదివితే సత్ఫలితాలు పొందుతారు.

శని దోషం ఉన్నవారు ప్రతి శనివారం నల్లని ఆవుకు తవుడు, పచ్చగడ్డి సమర్పించి తొమ్మిది ప్రదక్షిణలు చేస్తే... శని బాధలు తగ్గుతాయి. కుజదోషం వల్ల వివాహంలో ఆటంకాలు, ఆలస్యం అయ్యేవారు ప్రతి మంగళవారం 'కందులు' నానబెట్టి ఎర్రని ఆవుకు తొమ్మిది వారాలపాటు తినిపిస్తే... సత్ఫలితాలుంటాయి. అందువల్ల 'గోమాత' సకల దేవతా స్వరూపంగా భావిస్తారు.

★★★

**పుష్కరాలు 12 సంవత్సరాలకొకసారి వస్తాయి కదా. ఏ నదికి ఎప్పుడు వస్తాయో వివరించండి.**

**– రమణకీర్తి, గుంటూరు**

12 రాశుల్లో గురు సంచారం మనకి వివిధ నదుల పుష్కరాలను సూచిస్తుంది. అవి...

| | |
|---|---|
| మేషం | – గంగానది |
| వృషభం | – రేవానది |
| మిధునం | – సరస్వతీ నది |
| కర్కాటకం | – యమునా నది |
| సింహం | – గోదావరి |
| కన్య | – కృష్ణానది |
| తుల | – కావేరి |
| వృశ్చికం | – తామ్రపర్ణి |
| ధనుస్సు | – పుష్కర నది |
| మకరం | – తుంగభద్ర |
| కుంభం | – సింధు నది |
| మీనం | – ప్రాణహిత. |

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....................................

పుట్టిన తేదీ : ....................................

పుట్టిన సమయం : ..........................

పుట్టిన ఊరు (మండలం) : ..................

ప్రశ్న : ....................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

## 31-05-2015 నుండి 6-6-2015 రాశిఫలం



మేషం:Aries( అశ్విని, భరణి, కృత్తిక – 1) :తండ్రి నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. ఆధ్యాత్మిక ప్రసంగాల్లో పాల్గొంటారు. పండితులను సత్కరిస్తారు. భార్యతో విభేదాలు, ఆలస్యంగా భోజనం చేయడం, నిశ్చయమైన వివాహాలు వాయిదాపడడం వంటివి జరుగుతాయి. నరాలకు సంబంధించిన వ్యాధులు కలుగుతాయి. వృత్తిలో అభివృద్ధి ఉంటుంది.



వృషభం:Taurus (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2): ఈ రాశివారు ఈ నెల దుర్గామాతను పూజించుట వలన శుభఫలితాలు పొందుతారు. వివాదాలకు, చెడ్డ వ్యక్తులకు దూరంగా ఉండండి. వృత్తి వ్యాపారాల్లో పోటీ ఎక్కువగా ఉన్నప్పటికీ వారిపై విజయం సాధిస్తారు. మీ కుటుంబంలో ఒకరికి సంఘంలో పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.



మిధునం: Gemini (మృగశిర –3,4, ఆరుద్ర, పునర్వసు – 1,2,3): స్థిరాస్తులపైన ఆదాయం లభిస్తుంది. ఉద్యోగం మారుటకు ఇది సరైన సమయం. మనసులో ఉన్న విషయం ఉన్న విషయం ఇష్టమైన వారికి తెలియజేయండి. చేస్తున్న వృత్తి వ్యాపారాల్లో మార్పు వస్తుంది. మీ ఆలోచనలు, సలహాలు ఇతరుల అభివృద్ధికి సహకరిస్తాయి. బంధువర్గం వారితో విభేదాలు వస్తాయి.



కర్కాటకం: Cancer(పునర్వసు –4, గృహావసరాలకు విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మీ కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం రావడం వలన మీపై ఆర్థిక భారం తగ్గుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు సంబంధం లేని గొడవలలో ఇరుక్కుంటారు. మేధావులతో కలిసి ముఖ్యమైన విషయాలు చర్చిస్తారు.



సింహం:Leo (మఖ, పుబ్బ, ఉత్తర –1):అధికారంలో ఉన్న స్త్రీలతో విరోధం వస్తుంది. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్నది. విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొన్ని పనులు మధ్యలో ఆగినప్పటికీ తిరిగి ప్రయత్నం చేస్తే పూర్తవుతుంది. విందు వినోదాల పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేయాల్సివస్తుంది.



కన్య:Virgo ( ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2):కోర్టు వ్యవహారాలు వాయిదా కోరడం మంచిది. ఇతరులకిచ్చిన మాట తప్పవలసి ఉంటుంది. దూరప్రాంతంలో ఉన్న మిత్రుల సహకారంతో కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. పెద్దమొత్తంలో ధనం చేతికందుతుంది.



తుల: Libra (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3):నూతన ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రహస్య సమాలోచనలు చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగులపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కళాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకుంటారు. విద్యార్థులు అదనపు కోర్సులు నేర్చుకుంటారు. స్త్రీలు ప్రేమ పేరుతో మోసపోయే అవకాశం ఉన్నది.



వృశ్చికం: Scorpio (విశాఖ –4 అనూరాధ, జ్యేష్ఠ)ఆకస్మిక ధనలాభం. చిట్‌ఫండ్స్, ఇన్సూరెన్స్‌ల ద్వారా ధనం వస్తుంది. వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది. నూతన స్త్రీలతో పరి చయం కలుగుతుంది. విదేశీ ప్రయాణాలు లేక దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. విందువినో దాల పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేయాల్సివస్తుంది.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. నూతన స్త్రీలతో పరిచయం కలుగుతుంది. విదేశీ ప్రయానాలు లేక దూరప్రాంత ప్రయాణం చేస్తారు. విందువినోదాల పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేయాల్సి వస్తుంది.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ –2,3,4, శ్రవణం, ధనిష్ఠ –1,2): వృత్తిలో విఘ్నాలు, పాపకృత్యాలపై ఆసక్తి కలుగుతుంది. విదేశీ సంస్థల్లో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సినీ, మీడియా రంగంలోని వారికి మంచి అవకాశాలు వస్తాయి. శరీరానికి సుఖం లేకపోవడం, రాజకీయ నాయకులకు పదవీ భంగం కలుగుతుంది.



కుంభం:Aquarius (ధనిష్ఠ–3,4, శతభిష, పూర్వాభాద్ర– 1,2,3)ప్రయాణాలకు అవకాశం ఉన్నది. తండ్రికి అనారోగ్యం. ఇతరుల గురించి అనవసరంగా ఎక్కువ శ్రమపడవలసి వస్తుంది. తొందరపడి నిర్ణయాలు తీసుకోకుండా నిదానంగా వ్యవహరించండి. స్త్రీల గురించి ఎక్కువ ధనం ఖర్చు చేయాల్సి వస్తుంది.



మీనం:Pisces (పూర్వాభాద్ర –4, ఉత్తరాభాద్ర, రేవతి):గతంలో చేసిన పొరపాట్లకు శిక్ష అను భవించాల్సి ఉంటుంది. మీరు రహస్యంగా ఉంచాలనుకున్న విషయం పదిమందికి తెలిసి అల్లరి పాలు అవుతారు. స్థిరాస్తులు కొనే ప్రయత్నం చేస్తారు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ప్రభు త్వాధికారుల సహాయం లభిస్తుంది.

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు, ఫోన్: 8143383814. www.padmajaastro.com